

విద్యుత్ కోతలు నిరసిస్తూ రైతులు రాస్తారోక్

మిడ్జిల్ : గత రెండు రోజుల నుండి పెద్దగుండ్ల తండాలో విద్యుత్ లేక గిరిజనులు చీకట్లో నివసిస్తున్నారని అధికారులు రెండు రోజుల నుంచి విద్యుత్తు సరఫరా చేయకుండా ఏం చేస్తున్నారని రైతు సంఘం నాయకులు పల్లె తిరుపతి ,రాజేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై రాస్తారోక్,ధర్నా నిర్వహించారు. తండాలో రెండు రోజుల నుండి విద్యుత్ సరఫరా లేక చీకట్లో గిరిజనులు ఎలా నివసిస్తారని విద్యుత్ అధికారుల తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వానికి అధికారులకు గిరిజనులు రైతులు అంటే చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి విద్యుత్ అధికారులు ఆ నీకోస పోలీసులు చేరుకొని విద్యుత్ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

బాలానగర్ ఎస్సైగా శ్రీనివాస్

నవతెలంగాణ - బాలానగర్



బాలానగర్ మండల నూతన ఎస్సైగా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజలు తమకు సహకరించాలని ఆయన అన్నారు ఇక్కడ పనిచేసిన జయప్రద మహబూబ్‌నగర్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ నుంచి శ్రీనివాస్ బాలానగర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

వేడెక్కిన పాలమూరు రాజకీయం

- త్వరలో ముగ్గురు ప్రధాన నాయకులు కాంగ్రెస్ నాయకులు
- ఆలోచనలో పడ్డ టీఆర్ఎస్ అదిష్టానం
- వలసల్లో స్వతంత్ర్య అభ్యర్థుల నుంచి జాతీయ నాయకులదాక





(ఫైల్ ఫోటోలు)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నేను ఒకసారి నిర్ణయం తీసుకుంటే వెనకడుగు వేసేదే లేదు. టీఆర్ఎస్‌లో ఉండి ఆత్మగౌరవం చంపుకోలేను. నేను అనేక రకాల అవమానాలకు గురయ్యాను. గౌరవం లేని దగ్గర ఉండటం నావల్ల కాని పని అంటూ.. సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి పలు సందర్భాల్లో అన్నమాటలు మనకు తెలిసిందే.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేశాను. చిత్తశుద్ధితో పార్టీని ప్రజల గుండెల్లో నిలిపాను. ఏరు దాటినాక బోడమల్లయ్య అన్న రీతిలో బీఆర్ఎస్ అదిష్టానం వ్యవహరిస్తోంది. అందుకే పార్టీ ఏదైనా సరే బిఆర్ఎస్ ఓటిమికి శాయిశక్తుల కృషి చేస్తానని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు దీమా వ్యక్తం చేస్తున్నారు. నేను ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే కోట్లాది రూపాయలు పేదల కోసం ఖర్చు చేశాను. మునుముందు ఇంకా పేదల పక్షాన ఉంటాను. కల్వకుర్తి అభివృద్ధి కోసం విదేశీ పౌరసత్వాన్ని సైతం ఉపసంహరించుకున్నానని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఈసారి ప్రజల ఆశీర్వాదంతో కల్వకుర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని దీమా వ్యక్తం చేస్తున్నారు.

ఇక తలకొండపల్లి మండల జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలిశ్రీనివాస్‌రెడ్డిలు సైతం ఇక్కడి నుండే బరిలో ఉండేందుకు ప్రయత్నస్తున్నారు. జడ్చర్ల నుండి కాంగ్రెస్ ఎర్రశేఖర్, అనిరుధ్‌రెడ్డిలు పోటీ పడుతున్నారు. అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నది. పోటీకి తోడు జాతీయ, రాష్ట్ర నాయకులు ఉమ్మడి జిల్లాలో పర్యటనలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వారం తిరగకముందే నాగర్‌కర్నూల్, గద్వాల పర్యటించారు. మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్, హరీష్ రావులు సుడిగాలి పర్యటనలు చేశారు. సిఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క జిల్లాలో పీపుల్స్ మార్చ్ పేరుతో పాదయాత్ర పేరుతో అధికార పార్టీని కడిగిపారేశారు.

పార్టీ మారేందుకు సన్నాహాలు

మరో ఆరునెలల్లో శాసన సభా ఎన్నికలు రానుండగా అప్పుడే ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా నాయకులు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.ముఖ్యంగా స్వంత్ర్య అభ్యర్థులు మొదలుకొని జాతీయ పార్టీ నాయకుల దాక పార్టీలు మారడానికి సిద్ధం అవుతున్నారు. నాగర్‌కర్నూల్ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.ఇక మాజీ మంత్రి జూపల్లి, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సైతం కాంగ్రెస్‌లో చేరడానికి అదునుకోసం ఎదురు చూస్తున్నారు. ఇక ఉప్పల చారీటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రముఖ పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. గోలీ శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిలు సైతం ఈసారి ఎమ్మెల్యేగా బరిలో ఉండేందుకు తీవ్ర కృషి చేస్తున్నారు. ఇక జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, అనిరుద్‌రెడ్డిలు సైతం కాంగ్రెస్ నుంచి పోటీ పడుతున్నారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికలకు ఆరునెలల నుండే ప్రచారం చేస్తూ ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.

> మరో ఆరునెలల్లో శాసన సభా ఎన్నికలు రానుండగా అప్పుడే ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా నాయకులు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.ముఖ్యంగా స్వంత్ర్య అభ్యర్థులు మొదలుకొని జాతీయ పార్టీ నాయకుల దాక పార్టీలు మారడానికి సిద్ధమౌతున్నారు. రాబోయే కాలంలో నాయకుల పరిస్థితి ఎన్నికల్లో బయటపడబోతోంది. ఇప్పటికే పాలమూరు జిల్లాల్లో కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ ,టీడీపీ పలు పార్టీలు ఎన్నికలల్లో గెలుపుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. అందుకు పలు పార్టీల నాయకులు పాలమూరుకు పర్యటనలు, అభివృద్ధి శంకుస్థాపనలు చేస్తున్నారు.మరీ గెలుపు ఎవరిదనేది మరి కొద్దిరోజుల్లో తెలనుందని పలువురు మేధావులు తెలిపారు.

కొనసాగుతున్న పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా నుండి ఎస్సై , కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు వ్రాత పరీక్షా అర్హత పొందిన అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసా గుతున్నది. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రెండవ రోజు జిల్లా ఎస్పీ కె.నరసింహ అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో మొత్తం 500 మంది అభ్యర్థులకు గాను 434 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలి పారు. 434 మంది అభ్యర్థులకు ధ్రువపత్రాలను పరిశీలించడం జరిగినదని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏ.ఓ రుక్మిణీ బాయి, సాయుధ దళ డిఎస్పీ శ్రీ శ్రీనివాసులు, సుపెరింటెండెంట్ యెహోవా దాస్, ఐటీ సెల్ సిబ్బంది, పరిపాలన విభాగం సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేఎల్ఐ పెండింగ్ పనులను పూర్తి చేయాలి: ఎంపీపీ



నవ తెలంగాణ- మిడ్జిల్

కే ఎల్ ఐ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, కాల్వల వెంబడి బ్రిడ్జిలు లేక రైతులు పొలాల దగ్గరికి వెళ్లడానికి ఎంతో ఇబ్బందులు పడు తున్నారని పెండింగ్ పలను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని మున్ననూర్ గ్రామంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో రైతుల కోసం వంతెన నిర్మాణం పనులు అసంపూర్తిగా ఉండటం వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని రైతులు జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే ఆదేశాలతో గురువారం కేఎల్ఐ ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈ శ్రీకాంత్,డిఈ దేవరాజ్ అధికారులతో కలిసి కేఎల్ఐ వంతెనలను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేస్తామని అధికారులు రైతులకు హామీఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, శ్రీశైలం,వెంకటయ్య, గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

- హుస్నాబాద్ నోబుల్ ప్రైవేట్ ఐటిఐ కల్వకుర్తి
- ఐటిఐ చైర్మన్ పోతూరి నాగరాజు

నవతెలంగాణ - కల్వకుర్తి



ఐటిఐ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఐటిఐ చైర్మన్ పోతూరి నాగరాజు అన్నారు.కల్వకుర్తి పట్టణంలోని విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2003 నుంచి ఐటిఐ కాలేజీ వారి సహ కారంతో ఐటిఐ విద్యార్థులకు ఉజ్వల భవి ష్యత్ ఉంటుందన్నారు. ఒక సంవత్సరం, రెండు సంవత్సరం కోర్సు పూర్తి చేసిన వెంటనే గవర్నమెంట్ మరియు ప్రైవేటు సెక్టార్లలో అప్రెంటిస్ పొందగలరని గుర్తుచేశారు. ఫిట్టర్, కాలవ్యవధి రెండు సంవత్సరాలు, ఎలక్ట్రానిక్, మెకానిక్ రెండు సంవత్సరాలు, మెకానిక్ డీజిల్ ఒక సంవత్సరం, ఎలక్ట్రిషన్ రెండు సంవత్సరాలు,ప్లంబర్ ఒక సంవత్సరం కోర్సుల ఉన్నాయని తెలిపారు. ఐటిఐ అడ్మిషన్లు ప్రారంభమైన యన్నారు.ఎవరైనా ఆసక్తిగల విద్యార్థులు ఐటిఐ లో అడ్మిషన్ పొందగలరని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



మిడ్జిల్: మండలం లోని వేముల గ్రామానికి సంబంధించిన ఇరుకుల బాలమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. ఈ విషయం టిఆర్ఎస్ నాయకులు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి బాలమ్మ అంత్యక్రియల ఖర్చులకోసం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మృతురాలు కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ మిడ్జిల్ మండల అధ్యక్షులు బేవిని పాండు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మిడ్జిల్ మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కేంగురి చిన్న ఆంజనేయులు,రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు మాలే లింగం గౌడ్, వార్డ్ మెంబర్స్,మాలే శ్రీనివాస్ గౌడ్,బేవిని శ్యామ్,గ్రామ యూత్ అధ్యక్షులు గార్లపాటి శేఖర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బురం నిరంజ,మాలే ఆంజనేయులు,దాసు,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు యూడీఐడీ కార్డు తప్పనిసరి వద్దు

మహబూబ్‌నగర్:కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందేందుకు వికలాంగులకు యూడీఐడీ కార్డు తప్పనిసరి చేయాలనే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోలని వికలాంగుల జాతీయ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలకు యూనిక్ డిజేబులిటీ ఐడికార్డు తప్పనిసరి చేయాలనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేయాలంటే 2023-24 ఆర్థిక సంవత్సరం నుంచి యూడీఐడీ, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన వైకల్యం ధృవీకరణ పత్రంతో పాటు కేంద్రం జారీ చేసిన ప్రత్యేక వికలాంగ గుర్తింపు సంఖ్య లేదా ఎన్‌రోల్‌మెంట్ నంబర్‌ను తప్పనిసరి చేయడానికి ప్రభుత్వం సిద్ధమవ్వడం అన్యాయమన్నారు. దేశ వ్యాప్తంగా విక లాంగులందరికీ వైకల్యం ధృవీకరణ పత్రాలు లేవు. వారందరికీ నిర్దిష్ట గడువు లోపు వైకల్యం ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని వారు కోరారు.

విస్కీ టెట్రా పాకెట్స్‌ను స్వాధీనం

జోగులాంబ గద్వాల : నిన్న రాత్రి నందిన్నే చెక్ పోస్ట్ వద్ద ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి బస్సులో సోదాలు నిర్వహి స్తుండగా, జమన్న, మండలగేరి, రాయచూర్ నుండి (4)బీర్ బాటిల్స్,(7) విస్కీ టెట్రా పాకెట్స్ ఎ న్ డి వీ ఎ ల్ తెస్తుండగా స్వాధీనం అతడినీ అరెస్ట్ చేసి స్టేషన్ గద్వాల్‌లో అప్పగించారు. గురువారం తెల్లవారుజామున డీటీఎఫ్ గద్వాల్ ఇన్‌స్పెక్టర్ పటేల్ బానోత్ తన సిబ్బందితో కలిసి పులికల్ గ్రామం సమీపంలోని నాగలదిన్నె బ్రిడ్జి వద్ద రూట్ వాచ్ నిర్వహించారు. రెండు బైక్‌లతో పాటు రెండు కాటన్ ల ఒరిజినల్ చాయిస్ విస్కీ టెట్రా పాకెట్స్ ను స్వాధీనం చేసుకొనీ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన శ్రీరాముడు, రంగస్వామి . అను ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి స్టేషన్ లో అప్పగించారు. రెండు కేసులు నమోదయ్యాయి.



ప్రతి చెరువులో సాగునీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేస్తా

- రాష్ట ఎక్సైజ్ క్రీడల శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్
- ఊరురా పల్లె ప్రగతి సంబురాలు
- పల్లె ప్రగతిలో భవనాల శంకుస్థాపనలు



హన్వాడలో..

నవతెలంగాణ- హన్వాడ

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీరు తీసుకొచ్చి హన్వాడ మండలాన్ని ప్రతి చెరువులో సాగు నీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడల శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు గురువారం మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పల్లెలు బాగు పడ్డాయని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు వేశామని అన్నారు గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన గాలి ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు గత పాలనలో పెన్షన్లు 33 కోట్లు మాత్రమే వచ్చాయని నేడు 130 కోట్లు వస్తున్నాయని అన్నారు మండలంలో ఇప్పటికే నాలుగు చెక్ డాములు నిర్మించి భూగర్భ జలాలు పెంచామని అన్నారు అదే కాక మండలానికి మరో నాలుగు చెక్ డాములు మంజూరయ్యాయని వాటి ద్వారా మరింత సాగునీరు పెంచి పంటలు పండేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు పల్లెల్లో రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నారు 16 68 మంది కి కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష 16 రూపాయలు అందించామని అన్నారు బిజెపి కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఇలాంటి పథకాలు ఇక్కడ లేవని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టామని అన్నారు.మొక్కల పెంపకం కార్యక్రమం చేపట్టడం వల్ల వర్షాలు సకాలంలో పడుతున్నాయని అన్నారు వికలాంగులకు వారి సంక్షేమం కోసం వెయ్యి రూపాయలు పెంచి ఇస్తున్నామన్నారు. ఎస్సీ హాస్టల్ తీసుకొచ్చి పేద ప్రజలకు చదువుకునేందుకు వీలుగా మండలాన్ని తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు గోపాల్ యాదవ్ డిఆర్డిఏ పిడి యాదయ్య ఆర్డీవో అనిల్ కుమార్ ఏపీడి శారద ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తాసిల్దార్ భక్త శ్రీనివాసులు మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి ఎంపీపీ బాలరాజ్ నాయకులు కొండ బాలయ్య కొండ లక్ష్మయ్య జంబులయ్య, నాగయ్య, సర్పంచ్ రేవతి సత్యం వైస్ ఎంపీపీ కృష్ణయ్య గౌడ్ పాల్గొన్నారు



బాలానగర్‌లో..

బాలానగర్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో గ్రామాలలో పల్లె ప్రగతి చేపట్టిన కార్యక్రమాలను తెలియజేస్తూ హరిత హారం. శ్మశాన వాటిక. రైతు భౌతిక భవనాలు పరిశీంచారు. సర్పంచ్ ఎంపీటీసీ గ్రామ ప్రజలు కలిసి సమావేశం నిర్వహించారు.ఎంపీడీవో కృష్ణారావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో నిర్వహించారు.

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని సూరారం గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీర్ విభాగం నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ కులముని నర్సింహులు.సూరారం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం లేకపోవడంతో పలుసార్లు జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డికి తెలుపారు. ఎంఎస్ ఆర్ ఈజీఎస్ కింద 20 లక్షల రూపాయల వ్యయంతో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ఉడిత్యాలఎంపీటీసీ ప్రదీప్ గౌడ్,ఉప సర్పంచ్ పూడూరు లింగం ,మాజీ సర్పంచ్ బుర్ర పాండయ్య గౌడ్ వార్డు సభ్యులు గోపాల్ నాయక్ పూజారి మల్లేష్ , పూజారి నర్సింహులు , గ్రామ పెద్దలు సిల్వర్ లక్షమయ్య, గడ్డలసత్యం, బుర్ర శ్రీనివాస్ గౌడ్,దుబ్బ లక్షమయ్య ,సిల్వర్ యాదయ్య , వడ్ల శేఖర్ చారి,దుబ్బ కృష్ణ ,ఎండీ జావీద్ గొల్ల సందీప్,గొల్ల యాదయ్య , గొల్ల తిరుపతయ్య ,రాపల్లి యాదయ్య,వేముల నారాయణ రెడ్డి పూజారి పెద్ద నర్సింహులు ఉన్నారు.



బాలానగర్ : బాలానగర్ నుండి పెద్దరే వెళ్లి వరకు గుంతల మయం గా ఉన్న బీటీ రోడ్డు ప్రయాణికుల ఇబ్బంది దృష్టిలో పెట్టుకొని రోడ్డు గుంతల మయం కావడంతో ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ది తన సొంత నిధుల నుండి 30 లక్షల రూపాయలు ప్యాచ్ వర్క్ చేయడానికి మంజూరు. చేశారు. గురువారం రోడ్డు ప్యాచ్ వర్క్ చేస్తుండగా లక్ష్మారెడ్డి పల్లె ప్రగతిలో భాగంగా ఆ రోడ్డు పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే వెంటా మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాసరావు ఉన్నారు.



మిడ్జిల్‌లో..

మిడ్జిల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని గ్రామాలన్నీ అభివృద్ధి అభివృద్ధి బాటలో నిలిచాయి అంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అని ఎంపీపీ సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో బాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామపంచాయతీ ఎదుట జాతీయ జెండాలను ఎగరవేశారు.అనంతరం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను శాల్వా పూలమాలతో సర్పంచులు ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రశంస పత్రాలను గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సర్పంచ్ లు రాధిక వెంకట్ రెడ్డి, మంగమ్మ శ్రీనువాసులు, మంజుల భాస్కర్ నాయక్. జంగయ్య, భాస్కర్ నాయక్ జంగారెడ్డి, నారాయణ రెడ్డి, రాధిక ప్రతాప్ రెడ్డి, నిరంజన్, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కళాశాలల వసతిగృహాలలో ఆన్‌లైన్ ప్రవేశాలు వద్దు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుంచి బీసీ కళాశాల వసతిగృహాలలో ప్రవేశాలకు ఆన్ లైన్ పద్దతిలో ఆప్లై చేసుకోవాలని బీసీ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాల్లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ దిష్టిబొమ్మ దగ్దం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఒక విద్యార్థి ఆన్ లైన్‌లో హాస్టల్స్ సీటు కోసం దరఖాస్తు చేసుకొన్న తర్వాత విద్యార్థి 03 హాస్టల్స్ ఆప్షన్లు ఇవ్వాలని, ఎక్కడ సీటు వస్తే అక్కడ చేరాలని నిబంధన పెట్టారని తెలిపారు. దీని వల్ల హాస్టల్స్ చేరే పరిస్థితి ఉండదన్నారు. కేవలం 03 హాస్టల్స్ ఎంచుకోవడానికి విద్యా కేంద్రాలలో మాత్రమే ఉన్నాయన్నారు. కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కల్పించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. బీసీ విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు పిలుపునిస్తామని తెలిపారు. అద్దె భవనాల్లో నడుస్తున్న హస్టల్స్, సౌకర్యాలు లేని హస్టల్స్ నాణ్యమైన భోజనం అందించకుండా హస్టల్స్ ఎత్తివేసే కుట్ర చేస్తుందన్నారు. గతంలో లాగానే హస్టల్స్ అడ్మిషన్లు చేయాలని జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ ,కన్వీనర్ రాధిక నాయకులు.నందు ,రమాదేవి అంజి ,మొగిలి,మణికంఠ, విజయ్ పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే పథకాలు

- ఎమ్మెల్యేలు ఫాంహౌజ్‌లకే పరిమితం
- రెండు పడకల నిర్మాణాలేవీ
- నిజాయితీగా పనిచేసిన వారికి బిల్లులు రావడం కష్టం
- రాష్ట్రంలో రాజకీయాలు మారడానికి రెండు నెలలు చాలు
- నవతెలంగాణతో పెద్దకొత్తపల్లి ఎంపీపీ ప్రతాప్‌గౌడ్

> సర్పంచులను జీరో చేసి ఎమ్మెల్యేలు పెత్తనం చెలాయిస్తున్నారు. ఇక ఎంపీటీసీ , జడ్పీటీసీలు, ఎంపీపీలు సైతం ఉత్సవ విగ్రహాలుగానే ఉంటున్నారు. గతంలో ప్రజాస్వామ్యం పై నమ్మకం ఉండేది. ఇప్పుడు నియంతృత్వం రాజ్యమేలుతోంది.గతంలో ఇందిరమ్మ ఇంటిపేరుతో ఊరూరా వందల ఇళ్లు నిర్మాణం చేశారు. నేటికీ ఇందిరమ్మ ఇళ్లు దర్శనమిస్తాయి. బీఆర్ఎస్ పాలనలో పేదోడి కల కలగానే మిగిలింది.నాలుగేండ్ల క్రితం రుణమాఫి ప్రకటించారని తెలిపారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవతెలంగాణ : ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి,రెండుపడకల గదులు, దళిత బందు వంటి అనేక పథకాలు అమలు చేస్తుంది కదా.. మీరు ఎందుకు అసంతృప్తితో ఉన్నారు.

ప్రతాప్ : నిజమే... అనేక పథకాలు అమలు చేస్తున్నారు. అయితే పథకాలు కేవలం కమీషన్ల కోసమే అనే విషయం అందరికి తెలుసు. స్థానిక ఎమ్మెల్యేకు కమీషన్లు ఇవ్వనిదే పథకాలు ఇవ్వరు. అది దళితబందు, కళ్యాణ లక్ష్మి ఏదైనా కావచ్చు. ప్రతిదీ కమీషన్లు ఇస్తేనే లబ్ధిదారులకు అందుతాయి. ఇది నేను కాదు లబ్ధిదారులను ఎవరిని అడిగినా చెబుతారు.

నవతెలంగాణ : ధరణి పోర్టల్ పట్ల మీ అభిప్రాయం ఏమిటి ?

ప్రతాప్ : 90 శాతం ఎస్సీ,ఎస్టీ,బీసీల భూములను కబ్జా చేయడానికే ఈ విధానం తెచ్చారు. పేదల భూముల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదు.ముఖ్యంగా ధరణి వల్ల ప్రభుత్వ గైరాన్, పోరంపోగు వంటి భూములు పట్టాలు కావడం లేదు. దీంతో ప్రభుత్వం అందజేస్తున్న రైతుబంధు, బీమా వాటికి అర్హులు కావడం లేదు. ఇక కౌలు రైతుల విషయంలోనూ...సరైన విధానం లేదు. ప్రభుత్వం మారితే ధరణిపై పున సమీక్ష చేయక తప్పదు.

నవతెలంగాణ : నూతన పంచాయితీ రాజ్ చట్టం వల్ల కల్గిన ఉపయోగాలేమిటీ ?

ప్రతాప్ : నూతన పంచాయితీరాజ్ చట్టం వల్ల ప్రయోజనాలున్నా.. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదు. సర్పంచులు అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనుల్లేవు. చేసిన పనులకు బిల్లులు రావడం లేదు. ఎవరైనా డబ్బుల్లేక పనులు చేయకపోతే వారిని పదవి నుంచి సస్పెండ్ చేస్తున్నారు. అటు ప్రభుత్వ నిరాధరణ ఇటు ప్రజల నుంచి ఒత్తిడి తట్టుకోలేక ఇప్పటికే 64 సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సర్పంచులను జీరో చేసి ఎమ్మెల్యేలు పెత్తనం చెలాయిస్తున్నారు. గతంలో ప్రజాస్వామ్యం పై నమ్మకం ఉండేది. ఇప్పుడు నియంతృత్వం రాజ్యమేలుతోంది. ఎస్పీ, కలెక్టర్లు సైతం ఎమ్మెల్యేల చెప్పు చేతల్లో ఉంటున్నారు. పథకం ఏదైనా పార్టీ ప్రచారానికే ఉపయోగించుకుంటున్నారు.

నవతెలంగాణ : రెండు పడకల గదుల నిర్మాణం పేదోడి కల నెరవేరుతోంది. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు కదా... మీరు ఏమంటారు ?

ప్రతాప్ : గతంలో ఇందిరమ్మ ఇంటి పేరుతో ఊరూర వందల ఇళ్ల నిర్మాణం చేశారు. నేటికి ఇందిరమ్మ ఇళ్ల దర్శనం ఇస్తాయి. బిఆర్ఎస్ ఏలుబడిలో పేదోడి కల కలగానే మిగిలింది. నాలుగేళ్ల క్రితం రుణమాఫి ప్రకటించారు. ఇప్పటికీ అమలు జరగలేదు. ప్రతి ఒకరికి ఉద్యోగం లేకుటే నిరూద్యోగ భృతి ఇస్తామని చెప్పారు అది నీటి మూటలుగానే మిగిలిపోయాయి.

నవతెలంగాణ: వచ్చే ఎన్నికలలో మీరు తీసుకునే నిర్ణయం ఏమిటీ ?

ప్రతాప్ : అధికార పార్టీని ఓడించడం ఖాయం. మాజీ మంత్రి జూపల్లి పాలనలో కొల్లాపూర్ అభివృద్ధి చెందింది. బీఆర్ఎస్ పాలనలో ఇప్పుడు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉంది. తెలంగాణ రావడానికి కారణమైన జూపల్లిపై వివక్షతో పక్కన బెట్టారు. ప్రజలు మా వేంట ఉన్నంత కాలం జూపల్లికి ఓటమి అంటూ ఉండదు. అహర్నిశలు పార్టీకోసం పనిచేసిన వారిని కాదంటే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు. మండుటెండల్లో పాదయాత్ర చేసి పార్టీని బలోపేతం చేయడమేగాక రాష్ట్రం సాదనకోసం కృషి చేశాం. ఇప్పుడు అదే రీతిలో పయనిస్తాం. వచ్చే ఎన్నికల్లో పార్టీ ఏదైనా గెలుపు జూపల్లిదే.

నవతెలంగాణ
వనపర్తి
2
శుక్రవారం 16 జూన్ 2023



సర్పంచ్ హామీని నెరవేర్చిన మంత్రి

పెబ్బేర్ : పెబ్బేరు మండలం పరిధిలోని కొత్త సూగూరు గ్రామ పంచాయితీలో సర్పంచ్ జూదం వెంకటేష్ 25-01-2023 నాడు తన మొదటి కుమార్తె జూదం నిఖిత జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఇల్లాలిగా వొచ్చిన కొడల్లకు ఆడపిల్ల జన్మిస్తే 2016 రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీని గురువారం గ్రామానికి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దిగుల్ల శివకుమార్, లాస్య వారి కుమార్తె డి.వెన్నెలకు 2016లు అందిస్తూ ఆడపిల్లలను పుట్టనిద్దాం ఎదగనిద్దాం కార్యక్రమాన్ని ప్రారంభిచాడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పద్మ వెంకటేష్,ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, ప్రెసిడెంట్ వణం రాములు, పెంచికలపాడు గ్రామ సర్పంచ్ గోవిందు నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి,సత్యరెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ దిలీప్, మడల్ వైస్ ప్రెసిడెంట్ పరుషరముడు, రెడ్డి,ఉపసర్పంచ్ పల్లవి నాగేష్,కార్యదర్శి యాదగిరి, గ్రామ ప్రెసిడెంట్ రాంబాబు,రైతు సమితి అధ్యక్షులు జయ్యాన్న,వార్డ్ సభ్యులు ఫాక్రుద్దిన్,గంగమ్మ,నిర్మలమ్మ,రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

22న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అమరుల సంస్మ రణ తీర్మానం కోసం జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ అధికారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ ఆరులోకి రాత్రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నామని, అమరవీరుల తీర్మానం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 22వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. గౌరవ సభ్యులంతా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారు లందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్టీసీ బస్సు పాసుల కోసం దరఖాస్తులు చేసుకోండి

వనపర్తి : విద్యాసంస్థలు ప్రారంభమైన నేపథ్యంలో వనపర్తి డిపో పరిధిలోని విద్యార్థులు ఆర్టీసీ బస్సు పాస్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని వనపర్తి డిపో మేనేజర్ జి పరమేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బస్సు పాసులు ఒక సంవత్సరము నుండి 12 సంవత్సరాలలోపు బాలురులకు, 18 సంవత్సరాల లోపు బాలికలకు పదో తరగతి వరకు ఉచిత బస్ పాస్ సౌకర్యం ఆర్టీసీలో కల్పించామని పేర్కొన్నారు. ఈ బస్సు పాసుల కోసం 50 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. వనపర్తి డిపో పరిధిలోని పెబ్బేర్, కొత్తకోట, వనపర్తి బస్టాండ్లలో బస్సు పాస్ కౌంటర్లను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు, విద్యార్థులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ జి పరమేశ్వరి కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధం

పెద్దమందడి : మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో మంగళ వారం రాత్రి ట్రాన్స్ఫర్మర్ షార్ట్ సర్క్యూట్ తో పక్కనే ఉన్న గడ్డి దగ్ధమైంది. రైతు వెంకటరెడ్డి కథనం ప్రకారం మంగళవారం రాత్రి ట్రాన్స్ఫర్మర్ షార్ట్ సర్క్యూట్తో నిప్పు రవ్వలు వచ్చి పక్కనే ఉన్న గడ్డివాము పై పడటంతో మంటలు చెలరేగి పక్కనే ఉన్న స్ప్రింక్లర్ పైపులు 30, మోటారు స్టార్టర్,కేబుల్ వైరు కాలిపోయాయని వాళ్ళు తెలిపారు. మంటలు అధికంగా వ్యాపిం చడంతో పక్కనే ఉన్న పశువులపాకలో పశువులకు గాయాల య్యాయి. దీంతో రైతు వెంకట్ రెడ్డికి దాదాపు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు వాళ్ళు తెలిపారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందజేసే రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

దివ్యాంగులకు సదరం క్యాంపుల నిర్వహణ

వనపర్తి : వనపర్తి జిల్లాలో సదరం సర్టిఫికెట్లు పొందని అర్హులైన దివ్యాంగులందరికీ జూన్ మాసంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో వారం వారం సదనం క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదరం సర్టిఫికెట్ పొందని, రెన్యువల్ చేసుకొని వారు తమ దగ్గరలోని మీసేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకొని, సూచించిన తేదీలలో ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ల చేత వీక్షితో నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. వికలత్వం నిర్ధారణ పరీక్షలకు వచ్చే దివ్యాంగులు ఆధార్ కార్డు జిరాక్స్, మీ సేవ రసీదు పాత సదరం సర్టిఫికెట్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఎక్సరే మెడికల్ రిపోర్టు తీసుకొని రావాలని సూచించారు. సదరన్ క్యాంపునకు వచ్చే తీవంగులంతా మాస్కులు తప్పకుండా ధరించాలని సూచించారు. ఈనెల 16వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి మీ సేవలో స్లాట్ బుకింగ్లు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.

యాదవ కమిటీ భవనం ప్రారంభం

పెబ్బేరు : పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో యాదవ కమిటీ భవనాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. బుధవారం రాత్రి ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. యాదవులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేసిందని రెండో విడత గొర్రెలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దమందడి : ఖిల్లా గణపురం మండల పరిధిలోని కమలుదిన్పూర్ గ్రామంలో రమేష్ అనే యువకుడు పాముకాటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న తూడి మేగారెడ్డి యువజన సంఘం సభ్యులు బుధవారం సాయిచరణ్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామకృష్టారెడ్డి, మైబు తదితరులు పాల్గొన్నారు

ప్రజల ఉన్నతికి మౌలిక సదుపాయాలు కల్పించాం : మంత్రి





వనపర్తి : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉన్న స్థితి నుంచి గొప్పగా బతకడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ళ కాలంలో ఏర్పాటు చేసిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాలోని 9 గ్రామాలు, 6 హబిటేశన్లలో సుడిగాలి పర్యటన చేసి పల్లె ప్రగతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ ఒక్క రోజే రు. 18.65 కోట్ల రూపాయల అంచనా నిధులతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉదయం పెద్దగుడెం గ్రామ పంచాయతీలో 20 లక్షలతో గ్రామ పంచాయితీ భవనానికి శంఖుస్థాపన చేశారు. కంచిరావుపల్లి లో వడ్డెర కమ్యూనిటీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. కాంచిరావు పల్లి తాండా, తోమలపల్లి, రంగాపూర్, పెంచికలపాడు, కొత్త సూగూరు గ్రామ పంచాయతీల్లో ఒక్కో గ్రామ పంచాయతీకి 20 లక్షలు నిధులతో గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. శాఖాపూర్లో హెల్త్ సబ్ సెంటర్ కు శంఖుస్థాపన చేశారు. పెబ్బేరులో గోదాముకు ప్రారంభోత్సవం చేశారు. కొత్త సూగూరు, బూర్దిపాడు బీటీ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. గుమ్మడం గ్రామం నుండి యాపర్ల గ్రామానికి బి. టి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. వెంకటాపుర్ నుండి నాగసానిపల్లి గ్రామానికి వెళ్ళే బి.టి రోడ్డు మరమ్మతు పనులకు శంఖుస్థాపన చేశారు. పెబ్బేరు లో సహకార సంఘం భవనం, గోదాము నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయం పెద్ద గూడెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గ్రామాలను పాలకులు పట్టించుకునే వారు కారని, తెలంగాణ వచ్చాక ఈ తొమ్మిది సంవత్సరాల్లో ప్రతి గ్రామ పంచాయితీలలో ప్రజలు గొప్పగా బ్రతకడానికి కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి చెప్పారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ పల్లె ప్రగతి ద్వారా గ్రామాల రుపు రేఖలు మారిపోయాయని తెలియజేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి పట్టణంలో ఉండే సకల సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల వారికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల శైలజ, జెడ్పిటిసి పద్మ, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వనం రాములు, పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ రమేష్ నాయుడు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి :మండల గ్రామాలలో నేడు తెలంగాణ దశాబ్ది దినోత్సవాలా సంబరాలలో భాగంగా, పల్లె ప్రగతి దినోత్సవాన్ని నాడు 15 ఆరు 2023 దినమున పురస్కరించుకొని, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీ, సిగ్రిగేషన్, షెడ్డు, క్రిమిటోరియం, మరియు గ్రామపంచాయతీ లో ఉన్న ట్రాక్టర్లకు పూలు మామిడి ఆకులతో అందంగా అలంకరించుకొని ఘనంగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మూడు సంఘాల అధ్యక్షురాలు సరిత, లక్ష్మి, మస్తానామాకు,బహూమతులు ఇచ్చారు. ఈ సంబరాల్లో మండల్ తహసిల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో భవాని, నాగపూర్ సర్పంచ్ జ్యోతి,శ్రీనివాస్ రెడ్డి, రేవల్లి సర్పంచ్ గౌతమి, శివరాం రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు, ఎంపీటీసీ శ్రీశైలం, హై స్కూల్ "హెచ్‌ఎం" బాల్‌రెడ్డి,చెన్నారం సర్పంచ్ రమేష్, నాగపూర్ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ .రేవల్లి పంచాయతీ కార్యదర్శి కృష్ణ, జెడ్ పి డిప్యూటీ సిఈఓ రామేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాల్ రాజు ఉన్నారు.

పెబ్బేరు : అభివృద్ధి సంక్షేమాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిలో భారతదేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. కంచిరావుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. కంచిరావుపల్లి తండా, తోమాలపల్లి లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. వైశాఖపూర్ లో హెల్త్ సబ్ సెంటర్ కు శంకుస్థాపన చేయగా, పెబ్బేరులో ప్రాథమిక సహకార సంఘం గోదామును ప్రారంభించి, సింగిల్ విండో భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రంగాపూర్ లో హెల్త్ సబ్ సెంటర్ గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. పెంచికలపాడు లో గ్రామ పంచాయతీ భవనం, కొత్త సుగుర్ లో గ్రామ పంచాయతీ భవనం శంకుస్థాపనలు చేశారు. బూడిదిపాడు వరకు బీటీ రోడ్డు రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. గుమ్మడం గ్రామంలో యాపర్ల వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జడ్పీటీసీ పెద్దింటి పద్మ వెంకటేష్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రి స్వామి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, నాయకులు గౌని బుచ్చారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : అమరచింత మండల పరిధిలోని చింతరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ద ఉత్సవాలలో గురువారం పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సన్మానించి ,ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సేవలను కొనియాడారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి 20 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ నిర్మాణానికి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిల్ పంపిణి

నవతెలంగాణ -పెద్దమందడి.

పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల గ్రామంలో గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి పలు సేవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అంగన్వాడి మరియు ప్రైమరీ స్కూల్ లో అన్నప్రాసన కార్యక్రమం, అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బ్యాగ్స్ వాటర్ బాటిల్స్ పలుకలు అందజేశారు. అనంతరం గుండె పోటుతో మరణించిన శేవకుల నరసింహ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. దాసరి మొగులయ్య అనారోగ్యంగా ఉన్నందున వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో మోజర్ల గ్రామ సర్పంచ్ సునీత తిరుపతయ్య, ఉప సర్పంచ్ హరిచంద్ర రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వేణు, మోజర్ల గ్రామం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సతీష్,రాములు గౌడ్, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ ,సీడీపీఓకు వినతి

వనపర్తి : తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వనపర్తి ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సిడిపిఓ కృష్ణ చైతన్యకు తొమ్మిది డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్టాంజనేయులు ప్రసంగిస్తూ వనపర్తి ప్రాజెక్టు పరిధిలో అనేక సమస్యలు పేరుకుపోయాయని, టిఏడిఏ లు సంవత్సర కాలంగా ఇవ్వలేదని, గ్యాస్ బిల్లులు, కూరగాయల బిల్లులు, పాల బిల్లులు బకాయి ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టణానికి 6000 గ్రామాలకు మూడు వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినా నేటికీ అవి చెల్లించలేదని అన్నారు. ఆన్లైన్ ఆఫ్ లైను పేరుతో డబల్ డ్యూటీలు చేస్తున్నారని, ఏదో ఒకటి విధులు నిర్వహించేందుకు ఒకే పని అప్పగించాలని అన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు ఖర్చు సౌకర్యం కల్పించాలని, ఆట వస్తువులు ఇవ్వాలని, సెంటర్ నిర్వాహణకు కావలసిన పొరకలు ఇతర సామాగ్రి చాలా కాలం నుంచి ఇవ్వడం లేదని వాటిని ఇవ్వాలన్నారు. ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ కు సంబంధం లేని బిఎల్ఓ ఇతర విధులు అంగన్వాడీలకు చెప్పరాదని సూచించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, వనపర్తి హెల్పర్స్ యూనియన్ నాయకులు అలివేల తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వేసుకున్న ప్రతి ఒక్కరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

- 23న ధర్నాలు, 26న బస్సుయాత్రను విజయవంతం చేయాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం డి జబ్బార్



వనపర్తి : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్లు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జబ్బార్ మాట్లాడారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జూన్ 11వ తేదీ నుంచి 27వ తేదీ వరకు 26 జిల్లాలు 60 కేంద్రాల్లో 6500 మంది పేదలు 8 మాసాలుగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివాసాలు ఏర్పర చుకున్నా రన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో పాటు గుడిసెలు వేసుకున్న పేదలపై దాడులకు దిగడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా స్థిరమైన నివాసాలు లేక ప్రభుత్వాలు సహాయం చేస్తాయన్న ఆశతో ఎదురుచూసి చూసి ఎర్రజెండా అండతో ప్రభుత్వ స్థలాలను గుర్తించి గుడిసెలు వేసుకోవాల్సిన పరిస్థితిని ప్రభుత్వాలు కల్పించాయని గుర్తు చేశారు. అలాగే వనపర్తి జిల్లాలోని అమరచింత మండలం దుబాయ్ గుంట పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి స్థానిక పేదలంతా పోరాటాలు చేసి గుడిసెలు వేసుకున్నారన్నారు. నిరుపేదలంతా ఐకమత్యంగా 9 నెలలుగా గుడిసెలు వేసుకుని అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న వీరందరికీ 125 గజాల స్థలాన్ని ఒక్కొక్కరికి ప్రభుత్వం కేటాయించి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన పట్టా స్థలంలో ప్రభుత్వమే డబల్ బెడ్ రూమ్లు నిర్మించి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. అలాగే ధరణి పోర్టల్ లో నెలకొన్న భూ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న పోడు భూముల సమస్యను కాస్తుదారులకు భూమిపై హక్కును కల్పిస్తూ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల ఎకరాల భూమిని గిరిజనులు చెంచులు ఇతరులు దాదాపు 60 70 ఏళ్లుగా సాగు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని గుర్తు చేశారు. అలాగే వనపర్తి జిల్లాలోనూ 5000 ఎకరాల పోడు భూములను గిరిజనులు సాగు చేస్తూ కాస్తులో ఉన్నారని, వారందరికీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పనులు గ్రామీణ ప్రాంతాల్లో 100 నుంచి 200 రోజులకు పెంచాలని కోరారు. దాంతోపాటు పట్టణంలోని నిరుపేదలందరికీ ఉపాధి హామీ పనులు కల్పించేలా చట్టంలో మార్పులు చేసి, పట్టణ నిరుపేదలకు ఉపాధి హామీని అమలు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు ఇస్తున్న ప్రస్తుత కూలీని రూ.600కు పెంచి ఇవ్వాలన్నారు. నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు చేయాలని ప్రజలకు, లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి వామపక్ష వాదులంతా స్థానిక సమస్యలపై ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అధ్యయనం చేసి గుర్తించాలని ఆయన సూచించారు. ప్రతి ఇంట్లో ఏదో ఒక సమస్య ఉందని వాటిని గుర్తించి లబ్ధిదారుల చేత దరఖాస్తు చేయించి ప్రభుత్వ కార్యాలయాల్లో అందజేయాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈనెల 26న వనపర్తి జిల్లా అమరచింత ప్రాంతానికి ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు చేపట్టిన బస్సు యాత్ర రాబోతుందని, ఈ యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బస్సు యాత్ర ను స్థానిక, జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీఐటీయూ



వనపర్తి :నిరుపేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న మహా ప్రదర్శన, మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు సిఐటియు జిల్లా కమిటీ పిలుపునిచ్చిందని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పేర్కొన్నారు. సిఐటియు వనపర్తి జిల్లా కార్యాలయంలో గంధం మదన్ అధ్యక్షతన సిఐటియు వనపర్తి మండల కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ వనపర్తి పట్టణంలో పీర్లగుట్ట, అప్పయ్యపల్లి శివారు, రాజపేట శివారు, చిట్యాల, పెద్దగూడెం శివారులో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారన్నారు. కొందరికి ఇండ్లు కేటాయించారన్నారు. ఇంకా మిగిలిన ఇండ్లను అర్హులైన పేదలకు, కార్మికులకు అందజేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా మిగిలిన స్థలంలో పేదలకు స్థలాలు చూయించి ఇంటి నిర్మాణానికి నగదు ఐదు లక్షలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జూన్ 23న వనపర్తి తాసిల్దారు కార్యాలయం ముందు వ్యక్తిగత దరఖాస్తులతో ధర్నా చేపడుతున్నామన్నారు. కాబట్టి అద్దె ఇళ్లల్లో ఉండే పేదలు ఇల్లు లేని నిరుపేదలంతా వ్యక్తిగత దరఖాస్తులతో జూన్ 23న వనపర్తి అంబేద్కర్ చౌక్ నుండి తాసిల్దార్ కార్యాలయానికి చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సిఐటియు వనపర్తి మండల కన్వీనర్ గోపాలకృష్ణ, మండల కమిటీ సభ్యులు బి కవిత, జి. జ్యోతి, పెంటయ్య, మన్యం, చంద్రయ్య, గణేషు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Farheen Begum W/O Mohammed Jaffar, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 16-06-2023 నుండి 22-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Resdiential house open plot Nos.4 (northen side) extent 184 sq.yards,plot no.4/1 an extent of 46 sq.yards total 230 sq.yards in Sy.No.247,situated at Mamidimada Village,Ghanapur Mandal Wanaparthy Dist.,**boundedby ;**
East: plot no.3
West:land of others
North: Masijd road
South:remaining part of plot no.4

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Alwala Ramesh Goud S/O Alwala Naganna, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటు టకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయి మ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 16-06-2023 నుండి 22-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Resdiential house No.1-74(new 2.117(old) extent 133.33 sq.yards RCC roof ground floor plinth area 576 sq.fts.,The shed plinth area 360 sq.fts.,situated within the limts of Chowdarala village,Kollapur Municipality,Nagarkurnool Dist.,**boundedby ;**
East: House of Janardhan Goud
West: Remaining place of Donor
North: Road
South: House of Nagalaxmamma

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Avula Vasantha W/O Madhamsetty Kurumaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 16-06-2023 నుండి 22-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot no.14 part,in sy.no. 298/A an extent of 100 sq.yards,situated at Nagarkurnool village & Mandal, Nagarkurnool Dist.,**boun dedby ;**
East: part of plot no.14 of Gunti Jyothi
West:16 fr road
North: 20 fr road
South:plot no.25

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Madharavoni Manjula W/O Mahesh, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 16-06-2023 నుండి 22-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot no.8,an extent of 146.31 sq.yards,in sy.no.284/A2,which was coveretd from agriculutre to non agriculutre vide proc No.Lr.No.A/547/2019 dt 01-06-2019 situated at Chityala,Wanaparthy Mandal & Dist.,**boun dedby ;**
East: 33 fr road
West:plot no.21
North: plot no.9
South: Land of others

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Madhuraju Lalitha W/O Madhuraju Ramudu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటు టకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయి మ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 16-06-2023 నుండి 22-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House No.8-47,an exent of 252.77 sq.yards,along with open place situated at Sripuram Village, Nagarkurnool Mandal & Dist.,**boun dedby ;**
East: Road
West: Road
North: Land of V.Thirupathi Reddy
South: House of Sheri Kurva Bheeraiah

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Yenuganti Shekar S/O Yenuganti Venkataiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయి మ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 16-06-2023 నుండి 22-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Open plot No.21 southen side,total extent 102 sq.yards,in sy.no.194/2,195,198 &199 situated within the limits of Marchala Village Shivar of Kalwakurthy Mandal,Nagarkurnool Dist.,**boun dedby ;**
East: plot no.21/1
West:33 ft road
North: plot no.21 northern part
South:24 ft road

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mudavath Padma W/O Mudavath Laxman, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 16-06-2023 నుండి 22-06-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

House open plot bearing No.7 extent 55.91 sq.yards,16 part extent 66.66 sq.yards,total extent 122.57 sq.yards,in sy.no. 563/1,situated within the limts of Gopalpet Village & Mandal,Wanaparthy Dist.,**boun dedby ;**
Boundaries of plot no.7
East: plot no.6
West:plot no.8
North: plot no.16
South:R & B Road
Boundaries of plot no.16/part
East: plot no.15
West:plot no.16/part remaining
North: 20 ft road
South:plot no.7

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
కల్వకుర్తి,నాగర్‌కర్నూల్ జిల్లా
ఒ యస్ నం :32 OF 2023

మధ్యన : శ్రీ మతి వావిళ్ల బాగ్యమ్మ మరియు ఇతరులు ..... వాదులు

మరియు

తహసిల్‌దార్ మరియు ఇతరులు ..... ప్రతివాదులు

టూ
1.వావిళ్ళ బాగ్యమ్మ w/o లేట్ నర్సింహ్మా వయస్సు:38 సం॥లు. వృత్తి:వ్యవసాయం.
2.వావిళ్ళ శివ s/o లేట్ నర్సింహ్మా వయస్సు: 17సం॥లు.
3.వావిళ్ళ శివాణి D/o లేట్ నర్సింహ్మవయస్సు : 15సం॥లు అందరి గ్రామము వెల్దండ వెల్దండ మండలము, నాగర్‌కర్నూల్ జిల్లా గారు గౌ॥జూనియర్ సివిల్ జడ్జి కల్వకుర్తి లీగల్ హెయిర్ సర్టిఫికేట్ కొరకు దావా వేసినారు. ఇట్టి దావా నంబర్ ఒ.యస్.నం32 ఆఫ్ 2023 వావిళ్ళ నర్సింహ్మా తేది 23-09-2022 నాడు మరణించినాడు.ఇట్టి వావిళ్ళ నర్సింహాకు పైన పేర్కొన్న బడిన వ్యక్తులు అని వారసులు అని దావా వేసినారు. ఇట్టి వావిళ్ళ నర్సింహ్మకు సర్వే నంబర్ నం.484/4 విస్తీర్ణము ఎ.1-17 గుంటల వ్యవసాయ భూమి వెల్దండ గ్రామ శివారు లో కలదు.పైన పెర్కొన భూమికి పైన పెర్కొనబడిన వ్యక్తులు మేమే వారసులము అని గౌ॥ కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా వేసినారు.పైన పేర్కొన్న వ్యక్తులు కాకుండా వావిళ్ల నర్సింహ్మా ఎవరయిన వారసులు ఉన్నట్లయితే మీరు తేది 21-06-2023 నాడు ఉదయం 10:30 గం॥ మిరు గాని మీ తరుపున న్యాయవాదితో గౌ॥జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కల్వకుర్తిలో హాజరుకాగలరు.లేని యెడల ఇట్టి దావాను పరోక్షంగా అయిన వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం జరుగుతున్నది.

"ఇది కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం"

ఇట్లు
C.Krishnaiah
B.COM.B.L
Advocates
KALWAKURTHY
NAGARKURNOOL DIST.
9440722020

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు CHILUKURI GOUTHAM SHETTY S/O CHILUKURI SATYANARAYANA SHETTY, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటు టకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయి మ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 16-06-2023 నుండి 22-06-2023 వర కు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The H.No.2-95 extent 64'x 30' feets total 213 Square Yards situated at Ananthapur village of Gadwal Manadal,Jogulamba Gadwal District.,**boundedby ;**
East: C.C. Road
West: Matti Road
North: Satyanarayana Setty open place
South: Balagari Govindu and Srinivasa Rao house

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
కల్వకుర్తి,నాగర్‌కర్నూల్ జిల్లా
ఒ యస్ నం :31 OF 2023

మధ్యన : శ్రీ రాత్లవత్ అంజయ్య మరియు ఇతరులు ..... వాదులు

మరియు

తహసిల్‌దార్ ఆఫిసర్ మరియు ఇతరులు ..... ప్రతివాదులు

టూ
1.రాత్లవత్ అంజయ్య S/o లేట్ రాంసింగ్,వయస్సు:38 సం॥లు.వృత్తి:వ్యవసాయము గ్రామము కలిమిరాళ్ళ తండా H/o పెద్దపూర్, వెల్దండ మండలము,నాగర్‌కర్నూల్ జిల్లా
2.మూడవత్ నీల W/o తొక్య వయస్సు: 35సం॥లు. వృత్తి:వ్యవసాయము గ్రామము తుంకిబండ తాండ H/o వెల్దండ మండలము,నాగర్‌కర్నూల్ జిల్లా గారు కల్వకుర్తి గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లీగల్ హెయిర్ సర్టిఫికేట్ కొరకు దావా వేసినారు.ఇట్టి దావా నంబర్ ఒ యస్ 31 ఆఫ్ 2023 వాదులు తల్లి అయిన రాత్లవత్ జాని తేది 02-12-2022 నాడు మరణించినది. ఇట్టి రాత్లవత్ జానికు పైన పేర్కొనబడిన వ్యక్తులు వారసులు అని దావా వెసినారు.ఇట్టి రాత్లవత్ జానికి సర్వేనం;319/1A4/A విస్తీర్ణము ఎం-13 గుంటలు,సర్వెనెంబర్ 339/2ఉ-ఆ విస్తీర్ణము ఎం-20 గుంటలు,మరియు సర్వె నెంబర్ 340/1ఇ-ఆ విస్తీర్ణము ఎం-09 గుంటలు మొత్తం విస్తీర్ణము ఎ 1-17 గుంటలు పెద్దపూర్ శివార్ వెల్దండ మండలము,కలదు.

పైన పెర్కొన్న భూమికి పైన పెర్కొనబడిన వ్యక్తులు మేమే వారసులము అని గౌ॥ కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా వెసినారు.పైన పేర్కొన వ్యక్తులు కాకుండా రాత్లవత్ జానికి ఎవరయు వారసులు ఉన్నట్లుయితే మీరు తేది.23-06-2023 నాడు ఉదయం 10;30 గంటలకు మీరుగాని మీ తరుపున ఎవరయిన న్యాయ వాది ద్వారా హాజరు కాగలరు.లేని పక్షములో ఇట్టి దావాను పరోక్షంగా మీకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం జరుగుతుంది.

"ఇది కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం"

ఇట్లు
C.Krishnaiah
B.COM.B.L
Advocates
KALWAKURTHY
NAGARKURNOOL DIST.
9440722020

జంతుసంరక్షణ చట్టాలను అమలు చేయాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్



నవ తెలంగాణ- కందనూలు

జంతు సంరక్షణ చట్టాలను అమలు చేసి, జంతు సంక్షేమానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఆయన చాంబర్‌లో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంరక్షణ సామాజిక బాధ్యత పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. మానవులతోపాటు జీవించే జంతువులను హింసించకుండా, వాటి సంక్షేమానికి ప్రభుత్వం రూపొందించిన చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. జంతువులపై దయ, కరుణతో ఉండేందుకు విద్యార్థుల్లో అవగాహన కలిగించాలన్నారు. ఇందుకోసం పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డీఈవోను ఆదేశించారు. జంతువులను వాహనాల్లో రవాణా చేసేటప్పుడు గాయాలుకాకుండా జగ్రత్తలు పాటించాలన్నారు. వాహనాల్లో ఆరు జంతువులకంటే ఎక్కువ రవాణా చేయవద్దని, రవాణా అధికారి విధిగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆవులు, దూడలు, గేదెలను వధించుట నిషేధమన్నారు. పశువులు అక్రమ రవాణాపై పోలీస్, రవాణా శాఖల అధికారులు చెకోపోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. నాగర్ కర్నూల్ నుంచి జంతు అక్రమ రవాణా జరగకుండా పటిష్టంగా దృష్టి పెట్టాలన్నారు. జంతువులు తరలించే వాహనాలు. ఓవర్ లోడింగ్తో ఉన్నా జరిమానా విధించాలన్నారు. జిల్లాలోని కొత్త, హాజీపూర్, తిమ్మాజిపేట ప్రాంతాల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేసి జంతు రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జంతువులను అక్రమంగా రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయాలన్నారు. అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పీవీ. రమేష్, జిల్లా రవాణా శాఖ అధికారి ఎర్రిస్వామి, డీఈవో గోవిందరాజులు, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ అధికారి నాగమణి, మున్సిపల్ కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ మోహన్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు



నవతెలంగాణ -కందనూలు

పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం మంతటిలో ప్రజా సమస్యలపై ప్రజా సంఘాలపోరాట వేదిక ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియో జకవర్గ కేంద్రాలలో కొన్ని గ్రామాల్లో డబల్‌బెడ్రూం ఇల్లుకట్టించిన పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్‌బెడ్రూం ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, ఆ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి ద్వారా అర్హులైన వారికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు అశోక్, వెంకటయ్య, శ్రీనివాస్, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

లక్షా పథకాన్ని వర్తింపచేయాలి

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చల్లా మధుసూదన్ రెడ్డి..

నవ తెలంగాణ- వెల్దండ



బీసీలందరికీ లక్షా పథకాన్ని వర్తింపచేయా లని కాంగ్రెస్ మండల ఉపా ధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కులవృత్తులకు ఇచ్చే లక్షా పథకం కొన్ని కులాలకు పరిమితం చేయడంతో మిగతా కులాలు అన్యాయానికి గురవుతున్నారన్నారు. ముదిరాజు, గౌడ, యాదవ కులాలకు వ ర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కులాలకు లక్షా పథకాన్ని వర్తింప చేయకపోతే కాంగ్రెస్ తరపున ఆందోళన చేపడతామన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానాలు



నవ తెలంగాణ- వెల్దండ

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలపై గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు సర్పంచులు, గ్రామ పెద్దలు, కార్యదర్శులందరు కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పల్లెప్రగతి ద్వారా గ్రామాలన్ని సుందరంగా తీర్చిదిచిందన్నారు. గ్రామాల సుందరంగా తీర్చిదిద్దడంలో పంచాయతీ కార్మికుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కాలే లక్ష్మమ్మ వెంకటేష్, రామకృష్ణ, దార్ల కుమార్, కుమార్‌నాయక్, రేవతి, అపర్ణ, జయమ్మ శారదమ్మ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్



నవతెలంగాణ -వెల్దండ

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను పాఠశాలల జాయింట్ డైరెక్టర్ సరోజిని దేవి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల పాఠశాల రికార్డులను, పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. పాఠశాల పద్యాలు అందరూ కలిసి సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం పదోతరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు నిర్వహణ విధానాలపై చర్చించారు. జేడీతోపాటు ఏఎంవో మంజరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వెల్దండ: మండలంలోని పలుగుతండాలో అనారోగ్యంతో మృతి చెందిన రాములు కుటుంబానికి ట్రైలర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ. 14వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబసభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శంషుద్దీన్, ఈశ్వర్, కృష్ణయ్య, శ్రీను, కాలయ్య పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని వినతి

కల్వకుర్తి: అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సీడీపీవోకు గురువారం వినతిపత్రం అందజేశారు. బడ్జెట్లో అంగన్వాడీ ఉద్యోగులకు నిధులు పెంచాలని, వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగన్వాడీ ఉద్యోగుల కు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, శివ లీల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



నాగర్‌కర్నూలు

3

శుక్రవారం 16 జూన్ 2023

దేశం చూపు కేసీఆర్ వైపు..

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ -వెల్దండ

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిపై దేశ ప్రజలు పూర్తి విశ్వా సంతో ఉన్నారని, రాబోయే రోజులలో కేసీఆర్ దేశం వైపు ముందుకు సాగాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం చెరుకూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీని దేశ ప్రజలు ఆదరిస్తే సీఎం కేసీఆర్ తెలంగాణలో చేపడుతున్న పథకాలను దేశంలో అమలు చేస్తారని అన్నారు. అలాగే రాష్ట్రంలో దేశంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం, సీఎం కేసీఆర్‌ను ప్రధాన మంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో తలకొండపల్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, యువ నాయకులు సతీష్, కిరణ్, తిరుపతయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై గురువారం సాయంత్రం సమీకృత నూతన కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో తహసిల్దార్లు ఆర్డీవోలతో కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యక్రమాలను జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పూర్తిచేసే అంశంపై తాహసిల్దార్లు సమగ్ర సమాచారంతో సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల కమిషన్ జూన్ 23న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుందని, దీనికోసం జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలకు సంబంధించిన పూర్తి సంపూర్ణ సమాచారంతో సిద్ధం కావాలని అన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పకడ్బందీగా రెండోవిడత ఓటర్ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను సమగ్ర సమాచారంతో పునః పరిశీలించి పూర్తి నివేదికలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఏ నియోజ కవర్గంలోనూ ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికలు పకడ్బందీగా జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై 42 అంశాలపై అధికారులు సిబ్బందికి శిక్షణను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. బీఎల్ఓలతో సమావేశం నిర్వహించి ఓటర్ జాబితా సమగ్ర వివరాలను ఓటర్ నమోదు తొలగింపు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించన్నారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ర్యాంపులు తదితర ఏర్పాట్లను పరిశీలించి నివేదికలను అందజేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు హనుమాన్ నాయక్, పాండు నాయక్, తాసిల్దారులు డీటీలు తదితరులు ఉన్నారు.

మన ఊరు -మనబడి పాఠశాలల ప్రారంభం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 20న మంగళవారం నాడు నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మన ఊరు-మనబడికింద సకల వసతులతో ఆధునికీకరించిన 28 ప్రభుత్వ పాఠశాలలను మంత్రులు, శాసనసభ్యులు ప్రారంభిస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో గోవిందరాజులు తెలిపారు. మండలంలోని మరికల్ ప్రాథమి కోన్నత పాఠశాలను మనఊరు -మనబడి పనులతో ఆధునికరించిన పాఠశాలను డీఈవో గోవిందరాజులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఒకటి నుంచి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికీ మూడు వర్క్ బుక్‌లు, ఆరు నుంచి పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు సబ్జెక్టుకు ఒక్కోనోటు పుస్తకం చొప్పున అందించనున్నట్లు డీఈవో తెలిప్పారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు, సమాచార బదలాయింపుకోసం జిల్లాలోని 609 మంది ఉపాధ్యాయులకు టాబ్‌లను అందించనున్నట్లు డీఈవో వెల్లడించారు. జిల్లాలో మనఊరు -మనబడి పాఠశాలల్లో నిర్మితమైన 65ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతులను విద్యాదినోత్సవం సందర్భంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 20న నిర్వహించే తెలంగాణ విద్యాదినోత్సవం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక, ప్రథమికోన్నత, ఉన్నత పాఠశాల్లో సభలు, సమావేశాలను నిర్వహించి జిల్లాలో విద్యారంగంలో సాధించిన విజయాలను తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు వివరించాలని ఉపాధ్యాయులకు డీఈవో సూచించారు. విద్యార్థులకు రెండు జతల ఏకరూపదుస్తులు, ఉచితంగా పాఠ్యపుస్తకాలను అదే రోజు అందజేయనున్నట్లు తెలిపారు. మరికల్ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలను ఆయన పరిశీలించారు.

అంబరాన్నంటిన 'పల్లె ప్రగతి'

- రెపరెపలాడిన జాతీయ పతాకం

నవతెలంగాణ - తెలకపల్లి



మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లెప్రగతి దినోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం గ్రామ సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామాల పురవీధుల గుండా పల్లెప్రగతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కా ర్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. 2014 ముందు తర్వాత గ్రామాల్లో జరిగిన ప్రగతిని వచ్చిన నిధుల వివరాల ను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించి పంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులను పంపిణీ చేసి వారిని ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మండ లంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధశాఖల అధికారులు, ఉపసర్పంచులు, వార్డుమెంబర్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నడింపల్లిలో పల్లెప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పారిశుద్ధ కార్మికులకు సన్మాన పత్రాలు అందజేసి సన్మానించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్‌గౌడ్ తెలిపారు. గురువారం నడింపల్లిలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పల్లెప్రగతి దినోత్సవాన్ని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామంలో ర్యాలీగా పల్లెప్రకృతి వనం వైకుంఠధామం ఇరిగేషన్ షెడ్ తెలంగాణ క్రీడా ప్రాంగణం, నర్సరీలను సందర్శించి పంచాయతీ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గ్రామాన్ని ఎప్పటి కప్పుడు శుభ్రం చేస్తూ, అన్నిపనులు చేస్తున్నందుకుగాను వారి సేవలను గుర్తించి, పారిశుధ్య కార్మికులను సన్మానించి ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండునాయక్, తాసిల్దార్ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి నిరంజన్, అంగన్వాడీకార్యకర్తలు, ఆశావర్కర్లు, విలేజ్ బుక్ కీపర్స్, సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లెప్రగతి దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కా ర్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరం సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ.. 2014 ముందు తర్వాత గ్రామాల్లో జరిగిన ప్రగతిని వచ్చిన నిధుల వివరాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించి పంచాయతీ సిబ్బందికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణమ్మ, జటప్రోల్ సర్పంచ్ ఎస్కే కాజా, గోపులాపూర్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సింగవరం సర్పంచ్ చంద్రమ్మ, కొండూరు సర్పంచ్ గోపాల్, పంచాయతీ కార్య దర్శులు సాయిక్రిష్ణ, శ్రవణ్‌కుమార్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: మండలంలోని 18 గ్రామపంచాయతీలలో పల్లెప్రగతి దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని వైకుంఠధామం, చిగురిగేషన్ షెడ్, డంపింగ్‌యార్డ్, పల్లెప్రకృతివనం, గ్రామ ప్రజలు అంతకలిసి సందర్శించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి పంచాయతీ సిబ్బందికి సన్మానించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ నందు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లెప్రగతి దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లో జరిగిన ప్రగతిని వచ్చిన నిధుల వివరాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాతో సన్మానం చేసి ప్రతి ఒక్కరికి నగదు పురస్కారం 1500 రూపాయల నగదను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్న బీరయ్య, ఉపసర్పంచ్ రాములు, వార్డు మెంబర్లు నారోజువిజయలక్ష్మి, బండారు శాంతమ్మ, సంధ్యశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తాడూరు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాపగల్, పాలమూరు, ఇంద్రకల్, శిరసావాడ గ్రామపంచాయతీలలో గురువారం పల్లెప్రగతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్ మాట్లాడుతూ.. అనంతరం గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లో జరిగిన ప్రగతిని వచ్చిన నిధుల వివరాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అనుపటి యాదమ్మ అనుపటి శ్రీనివాసులు, పాలమూరు సర్పంచ్ నాగయ్య, గడ్డం బంగారయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందిని, వార్డ్ మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..



అచ్చంపేట రూరల్‌లో..

పర్యావరణ పరిరక్షణకు పల్లె ప్రకృతి వనాలు

- పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి
- మండల ప్రత్యేక అధికారి గోవిందరాజులు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు పల్లెపకృతి వనాలు డంపింగ్ యార్డ్‌లను నిర్మించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి చేయాలని మండల జిల్లా విద్యాధికారి గోవింద రాజులు అన్నారు. దశా బ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని పంచాయతీ కార్యాల యం లోని తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం పల్లె ప్రగతి ద్వారా, గ్రామానికి వచ్చిన నిధుల వివరాలను, వివిధ సంక్షేమ పథకాల ద్వారా గ్రామ ప్రజలకు జరిగిన లబ్ధిని, గ్రామంలో నిర్మించిన మౌలిక వసతుల వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరించారు. గ్రామ పంచాయతీ కార్మికులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు, అధికారులు ప్రజాప్రతినిధులు ర్యాలీగా గ్రామంలోని పల్లెప్రకృతివనం, నర్సరీ, వైకుంఠదామలను సందర్శించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక ఆధికారి గోవిందరాజులు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత పల్లెలన్నీ అభివృద్ధి చెందాయని, పట్టణాల్లో ఉన్న సౌకర్యాలను పల్లెల్లో కల్పిస్తూ తాగునీటికి ఇబ్బందులు తొలగి ప్రకృతి వనాలతో పల్లెలన్నీ పచ్చందాలతో కనువిందు చేస్తున్నా యని డీఈవో గోవిందరాజులు అన్నారు. మండలంలోని 26 గ్రామపం చాయతీల్లో 33 పల్లె ప్రకృతి వనాలు, 7 రైతు వేదికలు, 2 బృహత్ పల్లె ప్రకృతి వనాలు, 27 వైకుంఠదామాలు, 27 సెగ్రిగేషన్ షెడ్స్, తిమ్మాజిపేటలో కోతుల ఆహార కేంద్రం, కోడుపర్తిలో స్మారకవనం, ప్రతి గ్రామ పంచాయతీలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతోపాటు పల్లెల్లో 24గంటల కరెంట్ ప్రతి ఇంటికి మి షన్ భగీరథ స్వచ్ఛమైన నీటిని ప్రజలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక మంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో కరుణశ్రీ, ఎంపీవో బ్రహ్మాచారి, సర్పంచ్ గోపిగౌడ్, ఎంపీటీసీ లీలావతి, గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవతెలంగాణ -కందనూలు

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈ నెల 16 నుంచి నిర్వహించే జీపుయాత్ర గోడపత్రికలను తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని 45వ ఐఎల్‌సీ ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యువిటీ ఇవ్వాలని కనీస వేతనం రూ. 26వేలివ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పును అమలు చేస్తూ పనికి తగ్గవేతనం అందించాలని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 23న జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కో-శాధికారి జి అశోక్, అంగన్వాడీ ఉద్యోగులు జయమ్మ, యాదమ్మ భాగ్యమ్మ,అంజనమ్మ, వెంకటమ్మ, జయలక్ష్మి, రాధా,లలితా పాల్గొన్నారు.

కొండూరులో సామూహిక అక్షరాభ్యాసం



పెంట్లవల్లి: మండల పరిధిలోని కొండూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం లో భాగంగా గురువారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం సర్పంచ్ నల్లబోతులగోపాల్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, సింగిల్ విండోడైరెక్టర్ విజయరామారావు, ప్రధానోపా ధ్యాయులు రమేష్‌నాయక్‌చే పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్నం భోజన పథకం, అందిస్తుందన్నారు. బడీఈడు పిల్లలందరూ పాఠశాలలోచేరి, నాణ్యమైన విద్యను విద్యార్థులు అందరూ అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివకుమార్, రోహిణబేగం, గ్రామపెద్దలు రాము, కురుమయ్య, ధర్మరాజు, నాగరాజు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు ప్రశంసా పత్రాల అందజేత

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశబ్ది ఉత్సవాల భాగంగా గురువారం గ్రామపంచాయతీ ఆవరణను ముగ్గులతో, తోరణాలతో అలంకరించారు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ పెద్దల సమక్షంలో గ్రామసభ నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి పథకాల గురించి తెలియజేశారు.. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శశికళశివశంకర్, డిప్యూటీ తాసిల్దార్, ఉపసర్పంచ్ మాషన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగశేషు, వార్డుసభ్యులు గడ్డి గోపులఎల్లయ్య, మహేష్ ఆచారి, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని వెన్నచర్లలో సర్పంచ్‌రాధా బాలస్వామి, గంట్రావుపల్లిలో సర్పంచ్ చిన్నయ్య, పెద్దకార్‌ములలో శ్రీనివాస్‌రెడ్డి, అదేవిధంగా మండలంలోని అన్నిగ్రామ పంచాయతీలలో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, రాష్ట్ర ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

కుష్టురహిత సమాజంకోసం ఇంటింటా సర్వే



నవతెలంగాణ -తాడూర్

మండలంలోని పోల్కురులో వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు ఇంటింటి తిరిగి లెప్రసీ సర్వే నిర్వహించారు. పోల్కుర్‌లో ఇంటింటా తిరిగి కుష్టువ్యాధి లక్షణాలను అడిగి తెలుసుకున్నారు. 182 ఇండ్లలో సర్వేచేసి సంబంధిత రికార్డ్స్‌ను పరిశీలించారు. అనంతరం వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశకార్యకర్తల సమావేశంలో స్టేట్ లెప్రసి అధికారి డాక్టర్ సంతోషిలత మాట్లాడుతూ.. కుష్టువ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందించినట్లయితే పూర్తిగా నివారించి అంగవైకల్యం రాకుండా కాపాడు కోవచ్చని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారన్నారు. కుష్టువ్యాధి గ్రస్తులపై ఏలాంటి వివక్షత చూపొద్దన్నారు కుష్టువ్యాధి వారిం చడంలో అందరు కృషిచేయాలని వైద్య సిబ్బందిని కోరారు. డాక్టర్ సంతోషిలత, లోకధర్, నరసింహరెడ్డి, లూర్ధమ్ అరుణ, వైద్యాధికారి డాక్టర్ సంతోష్, డాక్టర్ మౌనిక, డీపీఎంవోలు సుకుమారెడ్డి, వెంకటయ్య, రాజేశ్వరి, జ్యోతీ పాల్గొన్నారు.

ఐటి దాడులను నిరసిస్తూ మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఇంటిపై వ్యాపారసంస్థలపై బుధవారం, గురువారం రెండు రోజులుగా జరుగుతున్న ఐటి దాడులను నిరసనగా కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గౌడ సంఘం మండల అధ్యక్షుడు నాగరాజు గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సల్లావుద్దీన్, నర్సింహ, బేక్కరి శివ, మెకానిక్ శివ, జంగయ్య, నగేష్, కుర్మయ్య అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఐటీదాడులకు నిరసనగా మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం మోదీ బొమ్మను రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి వ్యాపారసంస్థలపైదాడులు చేయడం మానుకోవాలని ఆయనపై నిందలు మోపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చీర్లం బాలస్వామి, వంశీనాయక్, పరశురాములు, అంజి పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని, తస్మాత్ జాగ్రత్త అని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. లోన్ ఆప్స్ ద్వారా అప్పు మీ ప్రాణాలకు ముప్పు అని అన్నారు. సైబర్ నెరగాళ్ల చేతిలో మోసపోయినచో వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఎన్సీఆర్పి పోర్టల్ వెబ్సైట్లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు స్పందిస్తారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం అనేక రకాలుగా నేరగాళ్ల ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, మీరు 5జి సేవలు పొందాలంటే 5జి సిమ్ కార్డ్ , సపోర్ట్ చేసే ఫోన్ తీసుకోవాలని అన్నారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారని, కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా ఉండాలన్నారు.

సర్వే చేసి జాబితా సమర్పించాలి : కలెక్టర్



ధరూర్ : ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన సర్వే చేపట్టి జాబితా సమర్పించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి గద్వాల తాహసీల్దార్‌ను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఎస్ పీ కార్యాలయం, డీఆర్డీఓ, పీ జేపీ క్యాంప్‌లో ఉన్న ఇరిగేషన్ డివిజన్ 1,2,3,4, కార్యాలయాలు, అగ్రి కల్చర్, పంచాయతీరాజ్ కార్యాలయాలు పరిశీలించారు. అలాగే జిల్లా గ్రంథాల యాన్ని పరిశీలించి విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకుని గ్రూప్- వన్ పరీక్షలు ఎలా రాశారు.. ఇతర పరీక్షలపై వారి అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆదేశిస్తూ పురాతన ప్రభుత్వ కార్యాలయాల పూర్తి సర్వే జాబితా పంపాలని ఆదేశించారు..

ఇందువాసిలో పులి సంచారం..!?



గట్టు : మండలంలోని ఇందంవాసి గ్రామ సమీపం, ఇంజమ్మ గుట్టలో పులిని చూశామని కొంతమంది గ్రామయువకులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం కొందరు యువకులు అడవి పంది వేట కోసం ఇంజమ్మ గుట్ట సమీపానికి వెళ్లగా అక్కడ అడవి పందిని వెతకడానికి ఉపక్రమించే క్రమంలో పులి కనిపించిందని యువకులు భయంతో గ్రామా నికి చేరుకొని గ్రామ స్తులకు తెలిపినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ విష యాన్ని అటవిశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అటశాఖ అధికారులు ఇందువాసి గ్రామానికి వస్తే పూర్తి సమాచారం తెలుస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్



ధరూరు : కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని అల్లపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యక ర్తల చిన్న నరసింహులు రోడ్డు ప్రమాదంలో మరణించారు . బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వంలో భాగంగా ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుం బానికి రూ.2లక్షల ప్రమాద బీమా కింద రెండు లక్షల చెక్కును గురు వారం వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే చేతుల మీదుగా భార్య రేణమ్మ నామిని కీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ందన్నారు. సీఎం కేసీఆర్కి, గద్వాల్ ఎమ్మెల్యేకి బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నజూ మున్నీసా బేగం, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శ న్‌రెడ్డి, ధరూర్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, సర్పంచ్ వీరన్న గౌడ్ ,కె.టి దొడ్డి మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు ఆంజ నేయులు, బీఆర్ ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, సర్వా రెడ్డి, ప్రభాకర్ గౌడ్, రంగస్వామి, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి పనులు


ఊట్కూర్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.గురువారం రైతు పోలాలలో కోపులు వేయటం, గ్రామం లోని ఇండ్లమధ్యన పేరుకుపోయిన కంపచెట్లను తొలగించడం తదితర పను లు కొనసాగాయి.కార్యక్రమంలో మెట్లు, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



గట్టు : మండలంలోని మల్లంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు గురువారం ఏకరూప దుస్తులను సర్పంచ్ మాణిక్యమ్మ చేతులమీదుగా గురువారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్, హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు సమయాపాలన పాటించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భీమన్న , చిన్న హన్మంతు,పెద్ద తాయన్న, తిమ్మప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక దినోత్సవ నిర్వహణపై సమావేశం



అలంపూర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఈ నెల 21న జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయంలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక దినోత్సవ నిర్వహణపై గురువారం ఆలయ కార్యాలయంలో ఆలయ కార్యనిర్వహ ణాధికారి పురేం దర్ కుమార్ అధ్యక్షతన, పాలకమండలి చైర్మన్ చిన్న కృష్ణయ్య ఆధ్వర్యంలో పాలకమండలి సమావేశం నిర్వహిం చారు. ఆధ్యాత్మిక దినోత్సవ నిర్వహణ, చేపట్టవలసిన ఏర్పాట్లు, ప్రముఖుల ఆహ్వానాలు తదితర అంశాలపై చర్చించారు.

విద్యార్థులకు సన్మానం



గట్టు : రెండ్రోజుల కిందల వెల్లడించిన నీట్ ఫలితాల్లో ర్యాంకు సాధించిన విద్యార్థులను ఎంపీపీ జె. విజయ్ కుమార్ అభినందించారు.గురువారం విద్యార్థుల స్వగ్రామమైన కొత్తపల్లికి చేరుకొని పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .లక్షలు ఖర్చుపెట్టి కార్పొరేట్ పాఠశాలలో చదివితేనే ఐఐటీ లేదా నీట్ ర్యాంకులు వస్తాయి అనుకునే తల్లిదండ్రుల భావనను పునరాలోచింపచేసే ఈ అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చూస్తే అందరూ ఆశ్చర్యపోవాల్సిందేనని అన్నారు. నీట్‌లో మొదటి ప్రయత్నంలోనే 604 మార్కులు సాధించిన వీరేష్, 422 మార్కులు సాధించిన కుర్వ కుమార్‌లు ఎంబీబీఎస్‌లో సీటు సాధించడాన్ని ప్రశంసించారు. తను వైస్ ఎంపీపీ గా ఉన్నప్పుడు ఈ విద్యార్థులను స్వయంగా గద్వాల్ ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసిన విషయాన్ని గుర్తుచేసుకొని సంతోషించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు మల్లేష్, కుర్వ హన్మేష్ , వార్డుమెంబర్ మల్లేష్, రంగన్న శివప్ప రామాంజనేయులు, సురేష్ , మహేష్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటర్ జాబితా తయారు చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

ధరూరు : ఓటరు జాబితా పకడ్బందీగా త యారు చేయాలని, ఇంటింటి సర్వే సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా సన్నద్ధంపై కలెక్టర్ ,అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ తో కలిసి తాహసీల్దార్లు, బీఎల్ ఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత ఓటర్ జాబితా రూపొందించాలని, ఓటర్ జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాల ధ్రువీకరణపై నివేదిక సమర్పించాలన్నారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన కార్యక్రమాలను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని తాహసీల్దార్లను ఆదేశించారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల కమిషన్ జూన్ 23న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుందని, ఇందుకు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అన్నారు. రెండో విడత ఓటర్ నమోదు కార్యక్రమం కోసం బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే జూన్ 23 లోగా పూర్తి చేయాలన్నారు. బూత్ స్థాయి అధికారులు తాహసీల్దార్ లు ప్రతి రోజూపర్యవేక్షించాలని సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించి పోలింగ్ కేంద్రాల వారీగా ఉన్న ఇండ్ల సంఖ్య, సర్వే చేసిన ఇండ్లు, కొత్తగా నమోదు చేయాల్సిన ఓటర్లు, శాశ్వతంగా తొలగించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, చనిపోయి న వారి వివరాలు , (డెత్ సర్టిఫికేట్ తప్పని సరిగా ఉండాలి) ఇల్లు మరీనా వారి వివరాలు ఓటరు కార్డులో సవరణలు తదితర అంశాలపై నివేదికలను తప్పని సరిగా ఈ.ఆర్.ఓ నెట్ ద్వారా సమర్పించాలన్నారు. ఓటరు జాబితా పకడ్బండీగా తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలు, వారికి అందించిన నోటీసులు, తదితర పూర్తి సమాచారం సిద్ధం చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో వచ్చిన దరఖాస్తులు, వాటిపై తీసుకున్న చర్యలపై నివేదిక అందించాలని పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా సేకరించిన వివరాలను బీ.ఎల్.ఓ యాప్ లో నమోదు చేసేలా చూడాలని అన్నారు. గద్వాల్ నియోజకవర్గం పరిధిలో ఓటర్ల తొలగింపు .వాటి వివరాలను మరోసారి ధృవీకరించాలని సూచించారు. క్షేత్రస్థాయి ధృవీకరణ ప్రక్రియపై నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో ఒక ఇంటిలో 6 కంటే అధికంగా ఓట్లు ఉంటే ప్రత్యేకంగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు.



దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పన కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలను వివరించాలన్నారు. ప్రతి మండలంలో పోలింగ్ కేంద్రాల వివరాలను సమర్పించాలని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు, దివ్యాంగుల కోసం చేసిన ఏర్పాట్లు, తాగు నీటి సౌకర్యం, విద్యుత్, మూత్రశాలల సౌకర్యం ఉన్నదా లేదా పరిశీలించాలని అన్నారు. నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్లను మ్యాపింగ్ చేయాలని, సెల్ ఫోన్ సిగ్నల్ రాని పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, తాహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, ఎం పీ ఓ లు, పంచాయతీ సెక్రటరీలు, సీ సెక్షన్ సూపరింటెండెంట్ వరలక్ష్మి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల స్వరూపాలే మారిపోయాయి

- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

ధరూర్ : పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల స్వరూపాలే మారిపోయాయని, పచ్చదనం-పరిశుభ్రతతో విరజిల్లుతున్నాయని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం గద్వాల మండలం వీరాపురం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, మండల ప్రత్యేకాధికారితో కలిసి హాజరయ్యారు. పల్లెలు ప్రగతికి చిహ్నాలని, పచ్చదనం పరిశుభ్రత ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తలంపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి పల్లెప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి గ్రామ పంచాయతీకి ప్రతి నెల ఆర్థిక సంఘం నిధులు అందజేస్తుండడంతో పాటు డంప్ యార్డులు, సేగ్రి గేషన్ షెడ్లు, వైకుంఠధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్,ట్రాలీ,డోజర్ వంటివి అందించి పల్లెలు పరిశుభ్రంగా ఉండేలా చేశారని, హరితాహారం క్రింద రోడ్డు కిరువైపుల, పబ్లిక్ సంస్థలలో విరివిగా మొక్కలు పెట్టి పచ్చదనానికి కృషిచేస్తున్నారని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా తెలంగాణా రాక ముందు, తెలంగాణ వచ్చాక ఈ 9 ఏళ్లల్లో గ్రామంలో వివిధ పథకాల ద్వారా సాధించిన ప్రగతి, అమలు జరుగుచున్న కార్యక్రమాలు, వచ్చిన నిధులు, లబ్దిపొందిన వివరాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. నాడు-నేడు ఫ్లెక్సీ ల ఏర్పాటు ద్వారా అభివృద్ధిని స్పష్టంగా చూపారు.జిల్లాలలోని 255 గ్రామ పంచాయతీలలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. 21 రోజుల పాటు పండుగలా నిర్వహిస్తున్న ఈ దశాబ్ది ఉత్సవాలు ఇప్పటి వరకు విజయవంతంగా నిర్వహిం పబడ్డాయని, ఇకముందు నిర్వహించే కార్యక్రమాలలో ఇదే స్ఫూర్తి కొనసాగి ంచాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించినవారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్ పీ ఓ వెంకట్ రెడ్డి, ఎంపీడీ ఓ రవీందర్, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు..

ధరూర్ : కేటీ దొడ్డి-జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం కేటీ దొడ్డి మండలంలోని చింతలకుంట గ్రామంలో గురువారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామపంచాయతీలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజెడ్పీటీసీ కె.రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై జెడ్పీటీసీా, సర్పంచ్ సువర్ణమ్మా గ్రామస్తులకు వివరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పారిశుధ్య కార్మికులను సత్కరించారు. అలాగే ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామంలో పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.తెలంగాణ పల్లెలు మౌలిక వసతులతో, పరిశుభ్రతతో, పచ్చదనంతో ఆహ్లాదకరంగా మారి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి అని గ్రామస్తులు అన్నారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ గోవింద్ రెడ్డి, సింగిల్విండ్ డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి, మాజీ ఎంపిటిసి నరసయ్య,ఆశా వర్కర్లు ఈరమ్మ అనురాధ,గ్రామ పెద్దలు నాగప్ప, తిరుపతి, కార్మికులు, ఏఈఓ నర్సింహులు, సర్పంచ్. కుర్వ శాంతమ్మ, ఎంపీటీసీ సరోజ ఈరన్న,బోయ హన్మంతు, రంగస్వామి, సవారప్ప, బాపని నర్సింహులు,కృష్ణమూర్తి,మశన్న, ఈరన్న, జగన్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ

గట్టు : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా గట్టు మండలంలోని అంతంపల్లి, ముచ్చోనిపల్లి గ్రామాలకు ఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి ఎంపీపీ విజయ్ కుమార్ జెడ్పీటీసీ బాసు శ్యామలలు ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి భూమిపూజ చేశారు. అంతకుముందు అంతంపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ జెండా విష్కరణ తర్వాత ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీలు గ్రామసభలో మల్టీపర్పస్ వర్కర్లకు పూలమాల, శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ , సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. గ్రామాల్లో వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ , సెగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తండాలను, హ్యాబిటేషన్ గ్రామాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ,అంతం పల్లి సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ముచ్చోని పల్లి సర్పంచ్ గోవిందు , మిట్టదొడ్డి సర్పంచ్ సెడ్రిక్ పీఆర్ ఏ ఈ ప్రభాకర్, రైతుబంధు సమితి అధ్యక్షుడు వేమారెడ్డి , టీఆర్ఎస్ నాయకులు తిమ్మప్పగౌడు, రాంరెడ్డి,ఆంజనేయులు,పుల్లయ్య, బత్తలయ్య, సత్యారెడ్డి , సత్యానారాయణ శెట్టి , ఆంజనేయులు , దుబ్బన్న , మాజీ సర్పంచ్ నరసింహులు , చిన్న వెంకట్రాములు , ఆంజనేయులు మహేష్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గట్టు : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మాచర్ల , మల్లంపల్లి , బల్గేరా తదితర గ్రామాల్లో మల్టిపర్పస్ వర్కర్లకు బలిగేర గ్రామంలోపూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బల్గేర గ్రామంలో జెండావిష్కరణ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను పూలమాల, శాలువాతో సన్మానించారు . కార్యక్రమంలో సర్పంచులు హనుమంతునాయుడు , మాణిక్యమ్మ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా 'పల్లెప్రగతి'

ఊట్కూర్ : దశాబ్ది ఉత్సవాలు భాగంగా మండలంలో పల్లెప్రగతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పలు వురిని సన్మానించారు. ఊట్కూర్, మల్లేపల్లి చిన్న పొర్ల, ఓ బ్లా పూర్ తదితర గ్రామాల్లో పల్లెప్రగతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఘన సన్మానం

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిన్నపొర్ల గ్రామ పంచాయతీలో గురువారం గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను సభలో వివరించారు. అలాగే గ్రామానికి ఎల్లవేళలా సేవలు చేస్తూ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం అయినా గ్రామ పంచాయతీ వర్కర్లను సన్మానించారు. ఈ సందర్భంగా జీపీ వర్కర్లకు రెండు జతల దుస్తులు, సబ్బులు, బూట్లు , గ్లౌజులు, పనిముట్లతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. గ్రామంలో ఆదర్శ మహిళలను సన్మానించారు. ఉత్సవాల్లో భాగంగా ఇళ్ల ముందు ముగ్గులు వేసిన మహి ళలను సన్మానించి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం రెండు రోజుల క్రితం ఉత్తమ ఏఈఓ గా ఎంపికైన చిన్నపొర్ల గ్రామ ఏఈఓ కల్పనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి , ఉప సర్పంచ్, కార్యదర్శి శివలీల, వార్డు సభ్యులు , అంగన్వాడీ టీచర్ , ఆశా వర్కర్లు, వీఆర్ఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.

మరికల్ : మండలకేంద్రంలో పల్లెప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని మరికల్, పల్లె గడ్డ , ఇబ్రహీంపట్నం , ఎలిగెండ్ల , మాధవర్, రాకొండ గ్రామ పంచాయతీలలో మరికల్ సర్పంచ్ కే గోవర్ధన్ అధ్యక్షతన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మరికెల్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, మండలంలోని వివిధ గ్రామాల్లో పల్లెప్రగతిలో చేపట్టిన వివరాలను వెల్లడించారు. విశేషంగా కృషి చేసిన పలువురిని శాలువాతో సత్కరించారు.. పల్లె ప్రగతి దినోత్సవంలో భాగంగా ఇంటి ముందు ఆకట్టుకునే ముగ్గు వేసిన మహిళను అభినందించారు.. పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డ్ తదితర నిర్మాణాలనుసామూహికంగా తరలివెళ్లి సందర్శించారు.ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో వన భోజనాలు చేశారు. గ్రామ పంచాయతీ బిల్డింగ్‌తో పాటు మిగతా వాటికి మామిడి ఆకులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రామకోటి, ఎంపీడీవో యశోదమ్మ, ఎంపీ ఓ బాలాజీ, ఎంపీపీ శ్రీకాళ రాజా వర్ధన్ రెడ్డి , జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ , వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ సీమ గోపాల్ , సుజాత శ్రీనివాసులు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, కో ఆప్షన్ మెంబర్ ఎండీ మతిన్, వార్డ్ మెంబెర్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశావర్కర్లు, మహిళా సంఘం సభ్యులు, మల్టీ పర్పస్ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

ధన్వాడ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 9గంటలకు గ్రామంలో పల్లె ప్రగతి ద్వారా సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తులంతా ర్యాలీ గా బయలుదేరి వైకుంఠధామం, నర్సరీ, క్రీడా ప్రాంగణం , పల్లె ప్రకృతి వనం తదితర వాటిని సందర్శించారు. అనంతరం తిరిగి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు రాంచంద్రి, ఎం.పాషలను సర్పంచ్ జీ. కృష్ణయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, బుజ్జమ్మ, అనురాధ, మైబమ్మ మీసాల పద్మ, పాతపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బుచ్చారెడ్డి, ఉప సర్పంచ్ అంజమ్మ , వార్డు సభ్యులు వై నర్సింహులు , అందే రవి, రాంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్వ : దశాబ్ది వారోత్సవాల్లో భాగంగా గురువారం నర్వ మండల పరిధిలోని రాయికోడు గ్రామంలో దశాబ్ది వారోత్సవాలను సర్పంచ్ డీ సుశీల శ్రీనివాసులు, ఎంపీపీ జయరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామపంచాయతీ వద్ద జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ నుంచి క్రీడా ప్రాంగణం వరకు గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద పల్లె ప్రగతి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బీ ఎస్ పీ మక్తల్ నియోజకవర్గం అధ్యక్షులు కందుకూరి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కాలనీని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ బడ్జెట్ రాలేదని, బడ్జెట్ వచ్చిన అనంతరం డ్రైనేజీని నిర్మిస్తామని సర్పంచ్ సుశీల తెలిపారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎంపీపీని, సర్పంచును, పంచాయతీ కార్యదర్శులు,పారిశుద్ధ్య కార్మికులను,ఆశా కార్యకర్తలను, గ్రామంలో చెత్త వేయడంలో సహకరించిన మహిళలను, అంగన్వాడీ వర్కర్లను, వన సేవకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాయప్ప గౌడ్ ,బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు నారాయణరెడ్డి, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, బి ఎస్ పి నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, గ్రామస్తులు మల్లేష్, సత్య రెడ్డి, జబ్బర్, మౌలానా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ధరూర్‌లో..



ఊట్కూర్‌లో..



ధన్వాడలో..



గట్టులో..



మరికల్‌లో..



నర్వలో..

రైతు బీమా చెక్కు అందజేత

గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం బాధిత కుటుంబసభ్యులకు రైతు బీమా చెక్కు అందజేశారు.గట్టు మండలంలోని ఎల్లందొడ్డి గ్రామానికి చెందిన రైతు అమరేష్ మృతి చెందాడు. దీంతో రైతు బీమా కింద మంజూరైన రూ. 5 లక్షల చెక్కును ఆయన భార్యకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆపదలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కి బాధితకుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేత

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లా కేటీ.దొడ్డి మండల ఇరికిచేడు గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరు బాబు రూ.1,00,116 లను స్వయంగా గ్రామంకు వెళ్లి గ్రామ వాల్మీకి కమిటీ వారితో మాట్లాడి నగదును అందజేశారు. ఈ సందర్భంగా వీరు బాబు మాట్లాడుతూ వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి, రామాయణాన్ని రాశాడు అని అన్నారు.అలాంటి మహాకవి విగ్రహం మీ గ్రామంలో నిర్మిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శివ రాజు, గ్రామ వాల్మీకులు, తదితరులు పాల్గొన్నారు.

